నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు

● ఫుడ్‌సేఫ్టీ అధికారి హృదయ



చందానగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కల్తీ ఆహార పదార్థాలను క్రయ విక్రయాలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్-21 ఫుడ్ సెక్యూరిటీ ఆఫీసర్ హృదయ అన్నారు. బయట ఆహార పదార్థాలు తీసుకునేముందు సురక్షితమా కాదా అని ఆలోచించి తీసుకోవాలన్నారు. ఆర్టిఫిషియల్ రంగు రంగుల పదార్థాల జోలికి వీలైనంత వరకు వెళ్లవద్దన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సురక్షితం లేని ఆహార పదార్థులు తీసుకుని అనారోగ్యాలకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కల్తీ పదార్థాలు అన్నిపిస్తే ఆహార భద్రత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆమె అన్నారు. ఆహార పదార్థాలు కల్తీ విషయంలో ఆంధ్రజ్యోతితో ఆమె సోమవారం ప్రత్యేకంగా మాట్లాడారు.

కల్తీ ఆహార పదార్థాలను ఎలా గుర్తించాలి?

సురక్షితమైన ఆహార పదార్థాలను తీసుకుని ఆరోగ్యవంతంగా ప్రతి ఒక్కరు ఉంటేనే సమాజం ఉంటుంది. ఆదిశగానే మేము అధికారుల ఆదేశానుసారంతో ముందుకెళ్తున్నాం. అందులో భాగంగా కల్తీ పదార్థాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. ఆర్టిఫిషియల్ రంగుమారిన పదార్థాలు, రుచిమారిన పదార్థాలను కల్తీ, లేదా కుళ్లిన్నట్లు గుర్తిస్తాం. వాటిని తీసుకువెళ్లి నాచారంలోని ల్యాబ్‌కు పంపించి రిపోర్టు వచ్చిన తర్వాత ముందుకెళ్తాం.

చందానగర్ సర్కిల్ పరిధిలో ఎన్ని హోటల్స్ ఉన్నాయి? వాటిని ఎలా మానటరింగ్ చేస్తారు?

చందానగర్ సర్కిల్ పరిధిలో 1800 వివిధ రకాల హోటల్స్, రెస్టారెంట్లు ఉన్నాయి. వాటిని నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తుంటాం.

ఇప్పటి వరకు ఎన్నికేసులు పెట్టారు, ఎంత జరిమాన విధించారు?

చందానగర్ సర్కిల్ పరిధిలో 30 కేసులు వివిధ హోటల్స్‌పై నమోదు చేశాం. అందులో 21 హోటల్స్‌కు జరిమాన రూ.9,20,000 వరకు విధించాం.

కల్తీ లేదా అపరిశుభ్ర, పాడైన ఆహార పదార్థాలు ఉంటే కేసులు నమోదు చేస్తారా?

సర్కిల్ పరిదిలో 1800 హోటల్స్, రెస్టారెంట్‌లతో పాటు చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో కుళ్లిన, అపరిశుభ్రంగా ఉన్నా, కల్తీ ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం. మొదటి సారిగా మా దృష్టికి వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నోటీసులు ఇస్తాం. తిరిగి మళ్లీ అదేవిధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

అనుమతులు, సెట్‌బ్యాక్ లేకుండా

యథేచ్ఛగా నిర్మాణాలు

● ప్రమాదం జరిగితే భారీస్థాయిలో నష్టం
● పట్టించుకోని అధికారులు
● భయాందోళనలో కాలనీ వాసులు

రాయదుర్గం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్స్ వదలకుండా భవనాలను నిర్మిస్తున్నారు... వాటిని హాస్టళ్లకు అద్దెలకు ఇస్తూ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు.. కాసులకు కక్కుర్తి పడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు.

గచ్చిబౌలి డివిజన్ టెలికాంనగర్, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, రాయదుర్గం, గోపన్‌పల్లి, ఖాజాగూడ, ఏపీహెచ్‌బీ కాలనీ, అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా అటువైపు అధికారులు పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వినబడుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఐదు, ఆరు అంతస్తుల భవనాలను సెట్‌బాక్స్ లేకుండా నిర్మించి యజమానులు కమర్షియల్‌గా మార్చి హాస్టళ్లకు అద్దెలకు ఇస్తున్నారు. ఒకే బిల్డింగ్‌లో ఎక్కువ మంది ఉండటంతో పాటు వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్లపై అడ్డుగా పెట్టడంతో కాలనీ వాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదైన ప్రమాదం జరిగితే ఆ బిల్డింగ్ చుట్టుపక్కల ఉన్న భవనాలు సైతం దెబ్బతినడంతో పాటు భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం అవకాశం ఉంది. హాస్టళ్లలో ఉండే వారు కూడా తక్కువ అద్దెకు కక్కుర్తి పడి గాలి, వెలుతురు.

పార్కింగ్ వంటి సదుపాయాలు లేకపోయిన ఉంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడరు. దీనిపై పలుమార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనికి భవన నిర్మాణ దారులు ఇచ్చే కాసులకు కొందరు అధికారులు కుక్కుర్తిపడి ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్నికాలనీ వాసులు టౌన్‌ప్లానింగ్ చర్యలను నిరసిస్తు ఆందోళనలు సైతం చేస్తున్నారు.

ఏదైనా ప్రమాదం జరిగితే...

సెట్‌బ్యాక్స్ లేకుండా నిర్మించే భవనాల్లో ఏదైన అగ్నిప్రమాదం, షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరిగితే చాలా తీవ్రస్థాయిలో నష్టం ఉంటుందని, దాని ప్రభావం పక్క ఇళ్లపై కూడా పడుతుందని కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో అడ్డదిడ్డగా వాహనాలు నిలపడంతో రాకపోకలు సాగించేందుకు మహిళలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. దీనిపై తరుచు గొడవలు జరుగుతున్నాయి.



గచ్చిబౌలి డివిజన్‌లో యథేచ్ఛగా జరుగుతున్న నిర్మాణం

అధికారులకు ఫిర్యాదు చేశాం

అనుమతులు లేకుండా తక్కువ స్థలంలో నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు ప్రశ్నిస్తే మీకేందుకు అని బెదిరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.

-రాజేష్, స్థానికుడు

నిర్మాణాలను సీజ్ చేస్తాం

సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై మాకు ఫిర్యాదులు వచ్చాయి. ఈమధ్య కాలంలోనే నేను పోస్టింగ్ తీసుకున్నారు. గతంలోనే కొన్ని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చాం. వారి నుంచి స్పందన రాకుంటే ఆ నిర్మాణాలు సీజ్ చేస్తాం. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే కూల్చివేస్తాం. అక్రమ నిర్మాణాలు ఎవరు చేసిన కఠిన చర్యలు తీసుకుంటాం. కోర్టు కేసుల వల్ల స్థానికంగా చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగింది. చర్యలు తీసుకుంటాం.

-ఏసీపీ వెంకటరమణ

శ్రీరామ్‌నగర్‌లో హాస్టళ్లను నిషేధించాలి

గచ్చిబౌలి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ ఏ-బ్లాక్ కాలనీలో మాస్టళ్ల ఏర్పాటును నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాలనీలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కమర్షియల్ హాస్టళ్ల ఏర్పాటు చేయడంతో కాలనీలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనే జీ సమస్య ఏర్పడుతుందన్నారు. హాస్టల్స్‌లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు, దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి కాలనీ కాలనీలో సమస్యలు సృష్టిస్తున్నానరని దీనిపై జీహెచ్‌ఎంసీ, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్యతో పాటు పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్లపై వాహనాలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు విజయలక్ష్మి, వాణి, వరాలు, శ్రీదేవి, లక్ష్మి, మాధవి, కవిత, శ్రీదేవి, దేవిక, రాము, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.



శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు



రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మారబోయిన అనిల్‌కుమార్‌యాదవ్

-చందానగర్, ఆంధ్రజ్యోతి

చందానగర్ సర్కిల్‌కు ముగ్గురు ఏఈలు రాక

చందానగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్‌కు ముగ్గురు ఏఈలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామపత్రాలు అందుకున్న ముగ్గురు సంతోష్, పావని, మన్యంనాయక్ ఏఈలుగా జాయిన్ అయ్యారు.

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

మియాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌షాక్‌తో నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి పడి కార్మికుడు మృతి చెందిన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లి జగద్గిరిగుట్టలో నివాసం ఉండే యాదగిరి (45) క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మియాపూర్ మయూరినగర్‌లో కొత్త నిర్మిస్తున్న నిర్మాణంలో ఉన్న భనంలో క్రెయిన్ ఆపేటర్‌గా చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మూడో అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



కార్యక్రమంలో సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి బలరామ్, ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల ప్రతినిధులు

సింగరేణి కాలరీస్ లాభాల్లో ట్రేడ్ యూనియన్ల పాత్ర కీలకం

సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి బలరామ్

రాయదుర్గం, అక్టోబర్ 28(ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ లాభాలు సాధించటంలో ట్రేడ్ యూనియన్ల పాత్ర కీలకంగా ఉందని సింగరేణి కాలనీ సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎం. బలరామ్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కీ)లో సింగరేణీ కాలరీస్ ట్రేడ్ యూనియన్ లీడర్లకు 4 రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ముగిసింది. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి కార్మికులు ఎన్ని సమస్యలు ఎదురైనా దీర్ఘకాలిక కమిట్‌మెంటుతో నిలిచి కృషి చేస్తున్నందుకే లాభాలు సాధిస్తున్నామన్నారు. అందుకు ట్రేడ్ యూనియన్లు ఐక్యమంతో సహకారం అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు, కార్మికులకు వారు చేసే పనిని గుర్తించి సాంకేతిక జ్ఞానం అందిస్తే నాణ్యమైన, మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సింగరేనీ కాలరీస్ అధికారులు, ఎస్కీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పీజేఆర్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన సోమవారం పీజేఆర్‌నగర్‌లో పర్యటించి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, తాగునీటికి సంబంధించిన సమస్యలు గుర్తించామని వీటి పరిష్కారానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జీహెచ్‌ఎంసీ అధికారులను కలిసి సమస్యలు వివరించి పరిష్కారానికి కృషి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.



పీజేఆర్‌నగర్‌లో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కార్యక్రమంలో రవి, శ్రీనివాస్, షౌకత్‌అలీమున్నా, అగ్రవాసు, మహేష్, నాగయ్యగౌడ్, సౌందరయ్య, నాగేశ్వరరావు, మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలి

●మాజీ కార్పొరేటర్ సాయిబాబా

రాయదుర్గం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రోడ్ల పక్కన వారంతపు సంతలు నిర్వహించే చిరు వ్యాపారులు సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను కలిసి తమ సమస్యలను వివరించారు. ఖాజాగూడలో ప్రతి మంగళవారం జరిగే సంతలో అధికారులు పెట్టుకొవద్దంటున్నారని, తమకు జీవనాధారం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సాయిబాబా వారితో కలిసి జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయా నికి వెళ్లి డీసీ అందుబాటులో లేక పోవడంతో ఎఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డిని కలిసి చిరు వ్యాపారుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన కోరారు.



ఏఎంఓహెచ్ శ్రీకాంత్‌రెడ్డితో మాట్లాడుతున్న కొమిరిశెట్టి సాయిబాబా

పేదలకు నిత్యావసరాల అందజేత

హైదర్‌నగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన పేద మహిళలకు హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామకృష్ణగౌడ్ చేతుల మీదుగా సోమవారం నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి తమ డివిజన్‌లో పేదలకు సంస్థ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు.

కార్యక్రమంలో భరత్‌గౌడ్, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు నిత్యావసరాలు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు, రామకృష్ణగౌడ్

క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుంటాం

● కాంటినెంటల్ ఆస్పత్రి చైర్మన్ గురు ఎన్ రెడ్డి

రాయదుర్గం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంటినెంటల్ ఆస్పత్రి ఎప్పుడు ముందు నిలుస్తుందని హాస్పిటల్ చైర్మన్, వ్యవస్థాపకుడు డాక్టర్ గురు ఎన్ రెడ్డి అన్నారు. సోమవారం హాస్పిటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంటినెంటల్ ఆస్పత్రి హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్‌కు అధికారిక స్పాన్సర్‌షిప్‌గా నిలుస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం హాస్పిటల్ చైర్మన్ గురు ఎన్ రెడ్డి, డైరెక్టర్ రాఘు ఎన్ రెడ్డి, హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ సీఈఓ ధ్రువ్ సూద్, హెడ్ కోచ్ థంగ్‌బాయి సింగ్‌టో, కెప్టెన్ అలెక్స్ సాజీలతో కలిసి వారు కాంటినెంటల్ లోగో ఉన్న కొత్త జెర్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఒక్కో సీజన్‌లో సగటున ఒకటి, రెండు గాయాలకు గురవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. గత సంవత్సరంలో 50 శాతం కంటే ఎక్కువ మంది క్రీడాకారులు శిక్షణ, మ్యాచ్‌ల సమయంలో కనీసం ఒక గాయానికి గురయ్యారన్నారు. ఆ సమయంలో వారికి తక్షణం చికిత్స అందించాల్సిన అవరం ఉందన్నారు. అథ్లెట్ల రికవరీ ప్రయాణంలో ప్రతి దశకు అత్యాధునికతతో చికిత్స అందించటానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. హైడ్రోథెరపీ, రోబోటిక్ నడక శిక్షణ, స్పోర్ట్స్ మెడిసిన్-శిక్షణ పొందిన వైద్యుల బృందం వంటి ఆర్ట్ సర్వీసులు హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్‌తో కలిసి ఆరోగ్యం, అథ్లెటిక్ ఎక్సలెన్స్ ప్రమాణాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హెచ్ఎఫ్‌సీ సీఈఓ ధ్రువ్ సూద్ మాట్లాడుతూ తమ భాగస్వామ్యం గురించి సంతోషం వ్యక్తం చేశారు. కాంటినెంటల్ హాస్పత్రి భాగస్వామ్యంతో తమ క్రీడాకారుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తూ అగ్రశేణి పునరుద్ధరణ సౌకర్యాలను పొందగలుగుతారన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ క్రీడాకారులు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గురు ఎన్‌రెడ్డి

కార్లో వెంబడించి.. కత్తితో బెదిరించి..

ఇఫ్కాయ్ బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థిపై దాడి ● దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లిలోని ఇఫ్కాయ్ విద్యార్థిని కార్లు వెంబడించి.. కత్తులతో బెదిరించి దాడికి పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంకర్‌పల్లిలోని ఇఫ్కాయ్ యూనివర్సిటీలో మాదాపూర్‌కు చెందిన ఆదిత్య విద్యార్థి ఇఫ్కాయ్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్స్ చదువుతున్నాడు. ఈనెల 26న కాలేజీ బస్సులో మాదాపూర్‌లో దిగిన అనంతరం అదే కళాశాలకు చెందిన సుమంత్ గ్యాంగ్ తను కార్లో వెంబడించి దాడిచేసి, కత్తులతో బెదిరించారు. ఆ తర్వాత రోజు నుంచి ఫోన్‌లు చేసి బెదిరిస్తూ.. టార్చర్ చేస్తున్నారు.

వారి వేధింపులు, బెదిరింపులు భరించలేని ఆదిత్య సోమవారం మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మూసీ సుందరీకరణకు జేఏసీ ఏర్పాటు చేయండి

● పునరావాసం కల్పించిన తర్వాతే బాధితులను తరలించాలి : ఆప్

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మూసీ బాధితులకు శాశ్వత పునరావాసం కల్పించిన తర్వాతనే వారిని వేరే ప్రాంతాలకు తరలించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు అన్ని పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేయాలని, డీపీఆర్ ప్రాజెక్ట్ రిపోర్టును విడుదల చేయాలన్నారు. ఆప్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మూసీబాధితుల సమావేశం సోమవారం జరిగింది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదనీ, ఇళ్లను అన్యాయంగా కూలిస్తే ఊరుకోబోమన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు పునరావాసం కల్పించకుండా వారిని రోడ్డున పడేయడం దారుణమన్నారు.

సమావేశంలో మూసీ బాధితుల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ అఫ్సా సలాం, వైస్ చైర్మన్ సుధారాణి, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాములు గౌడ్, మహిళా వింగ్ అధ్యక్షురాలు హేమ జిల్లోజు,డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు లక్ష్య నాయుడు, దివ్యంగా కమిటీ అధ్యక్షుడు రమేష్ దర్శనం, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖాలీం బాబా, నేతలు ఠాకూర్ రాకేష్ సింగ్, ఎండీ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కాలేజీల్లో బీఫార్మసీ సీట్లన్నీ ఫుల్

● బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుకూ డిమాండ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎంపీసీ అభ్యర్థులనే కాదు.. బైపీసీ అభ్యర్థులను కూడా జేఎన్‌టీయూ ఇట్టే ఆకర్షిస్తోంది. తాజాగా సాంకేతిక విద్యాశాఖ విడుదల చేసిన బైపీసీ స్ట్రీమ్ సీట్ల కేటాయింపులో జేఎన్‌టీయూ హైదరాబాద్, సుల్తాన్‌పూర్ బీఫార్మసీ కళాశాలల్లో సీట్లన్నీ భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఫార్మసీ కాలేజీలో మొత్తం 65 బీఫార్మసీ సీట్లుండగా, 43 రెగ్యులర్, 22 సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరీ సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే, జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో మొత్తం 66 బీఫార్మసీ సీట్లుండగా, 33సీట్లు రెగ్యులర్, మరో 33 సీట్లు సెల్ఫ్‌ఫైనాన్స్ కేటగిరీల కింద భర్తీ అయ్యాయి. కాగా, హైదరాబాద్ జేఎన్‌టీయూ కాలేజీలో గతేడాది ప్రారంభించిన బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులోని మొత్తం 64సీట్లలో ఎంపీసీ అభ్యర్థులు 26మంది చేరగా, బైపీసీ అభ్యర్థులు 38 మంది చేరడం విశేషం.

ముగిసిన వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

చందానగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఐదు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారిని పుష్పక వాహన రథంలో పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం, భక్తులు తదితరులు ఉన్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, స్పెషల్ ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణరావుతో పాటు ఇతర ప్రభుత్వ కార్యదర్శులు, అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కొత్తగా ఎన్నికైన చైర్మన్, సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమను తామ పరిచయం చేసుకున్నారు. యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కొన్ని పారాలతో పాటు 549 అడిట్ పారాస్, 41 సిఫార్సులపై చర్చను పీఏసీ చేపట్టాల్సి ఉందని చైర్మన్ ఆరెకపూడి గాంధీ తన ప్రసంగంలో వెల్లడించారు.

అవసరమైన సూచనలు అందించడం ద్వారా అవసరమైన నివేదికలను త్వరితగతిన సమర్పించేలా చూడాలన్నారు. పలు అంశాలపై చర్చించారు.



హెచ్‌సీఏహెచ్‌లో బాధితులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సంగీతాయాదవ్, ఆస్పత్రి సిబ్బంది

స్ట్రోక్ కేసులపై అవగాహన కల్పించాలి

● హెచ్‌సీఏహెచ్ సీఈఓ వివేక్ శ్రీవాస్తవ్

బేగంపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): స్ట్రోక్ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హెచ్‌సీఏహెచ్ సీఈఓ వివేక్ శ్రీవాస్తవ్ అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డేను పురస్కరించుకుని హెచ్‌సీఏహెచ్ సంస్థ ఉద్యోగులు వాక్‌థాన్, బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమాజిగూడ నుంచి గచ్చిబౌలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్ట్రోక్ రావడానికి ప్రధానంగా రక్తపోటు, మధుమేహం, ధూమపానం కారణమన్నారు. ప్రజల జీవన శైలి కారణంతోనూ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణలో స్ట్రోక్ కేసులు పెరుగుతున్నందున పునరావాస కేంద్రాల అవసరం ఉందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో స్ట్రోక్ బాధితులకు అవసరమైన వ్యాయామాలు చేయించడంతో పాటు వారి మానసిక ఉల్లాసానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఓఓ డాక్టర్ గౌరవ్ తుక్రాల్, కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ. 35, వంకాయ రూ. 45, బెండకాయ రూ. 65, పచ్చి మిర్చి రూ. 35, బజ్జి మిర్చి రూ. 70, కాకరకాయ రూ.45, బీరకాయ రూ. 55, క్యాబేజీ రూ. 23, బీన్స్ రూ. 115, క్యారెట్ రూ. 53, గోబి పువ్వు రూ. 23, దొండకాయ రూ. 50, చిక్కుడు కాయ రూ. 100, గోరు చిక్కుడు రూ. 55, బీట్‌రూట్ రూ. 35, క్యాప్సికం రూ. 75, ఆలుగడ్డ రూ. 36, కీర రూ.31, దోసకాయ రూ.40, సొరకాయ రూ. 25, పొట్లకాయ రూ. 23, కంద రూ. 65, ఉల్లిపొరక రూ.60, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ. 15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ. 37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ. 30, నిమ్మ కాయలు రూ. 50-60, మునగ కాయలు రూ. 8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ. 40, ఎండు మిర్చి రూ. 220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ. 100, కరివేపాకు రూ. 70, పర్వల్ రూ.40, పల్లికాయ రూ. 65, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు సమావేశం

ఫతేనగర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో మంగళవారం ఎమ్మెల్యే సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు డివిజన్ నాయకులు తెలిపారు. ఉదయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు.

సంతలకు ఆదరణ

- వారాంతపు సంతల్లో సరసమైన ధరలకు తాజా కూరగాయలు
- వారంలో రోజుకో కాలనీలో ఏర్పాటు
- విక్రయదారులకు, కొనుగోలుదారులకు మేలు

పూర్వం పల్లెల్లోని ప్రజలు నిత్యావసరాల కోసం టౌన్లకు, పట్టణాలకు వెళ్లి తెచ్చుకునేవారు. కాస్త పెద్ద ఊరైతే వారానికో సంత ఉండేది. ఆ సంతలోనే వారికి కావాల్సిన సరుకులు, వస్తువులు దొరికేవి. 'హిస్టరీ రిపీట్స్' అన్న చందంగా ఇప్పుడా సంస్కృతి హైదరాబాద్‌కి పునరావిర్భవించింది.



పండ్లు విక్రయిస్తున్న వ్యాపారి



సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న స్థానికులు

అల్లాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలైన గాయత్రీనగర్, వివేకానంద నగర్, సెంట్రల్ అల్లాపూర్, మూసాపేట్ డివిజన్‌లోని అవంతీనగర్, మోతీనగర్, బాలాజీ స్వర్ణపురి కాలనీ ఇలా దాదాపు అన్ని కాలనీలకు దగ్గరలో వారంలో ఏదో ఒక రోజు సంతలు కొనసాగుతన్నాయి. విక్రయదారులకు మంచి గిరాకీ ఏర్పడడంతో పాటు, ఇటు గృహిణులకు సరసమైన ధరల్లో ఇంటికి కావాల్సిన వస్తువులు, సరుకులు ఇంటికి చేరువలోనే లభిస్తున్నాయి. దీంతో సంతలకు బాగా ఆదరణ పెరిగింది. కొన్ని చోట్ల ఇవి జాతరలను తలపిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. భారీగా అద్దెలు కట్టుకుంటూ షాపును నడుపుకొనే కన్నా ఇలా సంతల్లో విక్రయిస్తూండడం లాభసాటిగా ఉందంటున్నారు కొందరు విక్రయదార్లు. అల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో మడిగెల కిరాయిలు భారీగా ఉండడమేకాక డిపాజిట్లు కూడా పెద్దమొత్తంలోనే చెల్లించాల్సి ఉంటుంది. విక్రయదారులు అంత ఆర్థిక భారం కన్నా ఇలా వీక్లీ మార్కెట్లే మేలని అనుకుంటున్నారు.

తోట నుంచి నేరుగా సంతలోకి..

కొందరు రైతులు కూరగాలను తమ తోటనుంచి నేరుగా సంతకు తెచ్చి తాజాగా విక్రయిస్తారు. దాంతో మధ్యవర్తుల కమీషన్లు లేకపోవడమే కాకుండా పండించిన రైతుకు బాగా గిట్టుబాటవుతుంది. ఇటు కాలనీల వాసులకు నిలువ చేయని తాజా కూరగాయలు అందడం, సూపర్ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరకే లభిస్తుండడంతో వీక్లీ మార్కెట్లకు ఆదరణ పెరిగింది.

క్యాష్‌లెస్ పేమెంట్స్

ఒక్కోసారి చిల్లర లేక ఇబ్బంది పడతుంటాం. కూరగాయలు కొనేటప్పుడు ఈ పరిస్థితి ఎక్కువగా ఎదురవుతుంది. వీక్లీ మార్కెట్ సంతల్లో విక్రయదార్లు ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా పేటీఎమ్, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్‌తో చెల్లింపులు చేయించుకుని కూరగాయలు విక్రయిస్తున్నారు. ఇది కస్టమర్లకు కూడా సౌకర్యంగా ఉండడం కూడా వీక్లీ మార్కెట్ల క్రేజ్ పెంచింది.



- ఇక్కడి వారాంతపు సంతల్లో దాదాపుగా 400 మంది చిరు వ్యాపారులకు మేలు కలుగుతోంది. కాలనీల వాసులకూ అందుబాటులో కూరగాయలు, నిత్యావసరాలతో పాటూ చిన్నచిన్న గృహోపకరణాలు సంతల్లో దొరుకడంతో సంతలకు ఆదరణ లభిస్తోంది.

- సబీహా గౌసుద్దీన్, కార్పొరేటర్, అల్లాపూర్ డివిజన్



- వీక్లీ మార్కెట్‌తో ప్రజలకు కూరగాయలతో పాటు నిత్యావసరాలు అందుబాటులో ఉన్నమాట పక్కనపెడితే, మాలాంటి చిరువ్యాపారులకు ఉపాధి కలుగుతోంది.

- జాబెర్, విక్రేత - చిరు వ్యాపారి, గాయత్రినగర్ సంత



- చిరు వ్యాపారులకు స్ట్రీట్ హాకర్స్ గుర్తింపు కార్డులను జీహెచ్ఎంసీ జారీ చేసింది. అలా నమోదు చేసుకున్న విక్రేతలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తే బాగుంటుంది.

- నాగిళ్ళ రాజి రెడ్డి, సమాజ సేవకుడు, జనప్రియ నగర్



- సంతలు ఏర్పాటైనందుకు తోటి విక్రేతలకు ఎంతో ప్రయోజనంగా ఉంది. ప్రభుత్వం మాకు తగిన గుర్తింపునిచ్చి సంక్షేమ పథకాల్లో కూడా అందరినీ ఆదుకుంటే బాగుంటుంది. వారం మొత్తం పలు చోట్ల (కాలనీల్లో) ఒక్కోరోజు ఒక్కో కాలనీలో ఇలా ఏర్పాటు చేసుకుని విక్రయిస్తాం.

- కృష్ణ, విక్రేతల సంఘం నాయకుడు, అల్లాపూర్

జేఎన్‌టీయూ కాలేజీల్లో బీఫార్మసీ సీట్లన్నీ ఫుల్

- బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుకూ డిమాండ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఎంపీసీ అభ్యర్థులనే కాదు.. బైపీసీ అభ్యర్థులను కూడా జేఎన్‌టీయూ ఇట్టే ఆకర్షిస్తోంది. తాజాగా సాంకేతిక విద్యాశాఖ విడుదల చేసిన బైపీసీ స్ట్రీమ్ సీట్ల కేటాయింపులో జేఎన్‌టీయూ హైదరాబాద్, సుల్తాన్‌పూర్ బీఫార్మసీ కళాశాలల్లో సీట్లన్నీ భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఫార్మసీ కాలేజీలో మొత్తం 65 బీఫార్మసీ సీట్లుండగా, 43 రెగ్యులర్, 22 సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరీ సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే, జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో మొత్తం 66 బీఫార్మసీ సీట్లుండగా, 33సీట్లు రెగ్యులర్, మరో 33 సీట్లు సెల్ఫ్‌ఫైనాన్స్ కేటగిరీల కింద భర్తీ అయ్యాయి. కాగా, హైదరాబాద్ జేఎన్‌టీయూ కాలేజీలో గతేడాది ప్రారంభించిన బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులోని మొత్తం 64సీట్లలో ఎంపీసీ అభ్యర్థులు 26మంది చేరగా, బైపీసీ అభ్యర్థులు 38మంది చేరడం విశేషం.

సింగరేణి కాలరీస్ లాభాల్లో ట్రేడ్ యూనియన్ల పాత్ర కీలకం

- సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి బలరామ్



కార్యక్రమంలో సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి బలరామ్, ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల ప్రతినిధులు

రాయదుర్గం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ లాభాలు సాధించడంలో ట్రేడ్ యూనియన్ల పాత్ర కీలకంగా ఉందని సింగరేణి కాలనీ సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎం.బలరామ్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కీ)లో సింగరేణి కాలరీస్ ట్రేడ్ యూనియన్ లీడర్లకు 4 రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ముగిసింది. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి కార్మికులు ఎన్ని సమస్యలు ఎదురైనా దీర్ఘకాలిక కమిట్‌మెంటుతో నిలిచి కృషి చేస్తున్నందుకే లాభాలు సాధిస్తున్నామన్నారు. అందుకు ట్రేడ్ యూనియన్లు ఐఖ్యమంతో సహకారం అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు, కార్మికులకు వారు చేసే పనిని గుర్తించి సాంకేతిక జ్ఞానం అందిస్తే నాణ్యమైన, మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ అధికారులు, ఎస్కీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ సుందరీకరణకు జేఏసీ ఏర్పాటు చేయండి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాధితులు, ఆప్ నాయకులు

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మూసీ బాధితులకు శాశ్వత పునరావాసం కల్పించిన తర్వాతనే వారిని వేరే ప్రాంతాలకు తరలించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు అన్ని పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేయాలని, డీపీఆర్ ప్రాజెక్ట్ రిపోర్టును విడుదల చేయాలన్నారు. ఆప్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మూసీబాధితుల సమావేశం సోమవారం జరిగింది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదనీ, ఇళ్లను అన్యాయంగా కూలిస్తే ఊరుకోబోమన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు పునరావాసం కల్పించకుండా వారిని రోడ్డున పడేయడం దారుణమన్నారు. సమావేశంలో మూసి బాధితుల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ అఫ్సా సలాం, వైస్ చైర్మన్ సుధారాణి, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాములు గౌడ్, మహిళా వింగ్ అధ్యక్షురాలు హేమ జిల్లోజు,డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు లక్ష్య నాయుడు, దివ్యంగా కమిటీ అధ్యక్షుడు రమేష్ దర్శనం, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖాలీం బాబా, నేతలు ఠాకూర్ రాకేష్ సింగ్, ఎండీ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్స్ విజేతలు ఆదిత్య, నాగజ్యోతి



ట్రోఫీలతో క్యారమ్స్ విజేతలు

హైదరాబాద్, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): సీబీఆర్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్‌లో సింగిల్స్ విజేతలుగా ఆదిత్య, నాగజ్యోతి నిలిచారు. సీబీఆర్ ఇండోర్ స్పోర్ట్స్ హాల్‌లో సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఆదిత్య 13-22, 25-11, 25-6తో సూర్యప్రకాశ్‌ను ఓడించి టైటిల్ నెగ్గాడు. నరేశ్‌కు మూడోస్థానం దక్కింది. మహిళల సింగిల్స్ టైటిల్ పోరులో నాగజ్యోతి 18-12, 20-25, 20-11తో జయశ్రీని ఓడించింది. నందిని మూడోస్థానంలో నిలిచింది. పురుషుల సింగిల్స్ నెగ్గిన ఆదిత్య డబుల్స్‌లోనూ విజయం సాధించి 'డబుల్' అందుకున్నాడు. డబుల్స్ ఫైనల్లో ఆదిత్య/సూర్యప్రకాశ్ జోడీ 2-0తో అనిల్/దినేశ్ జంటను ఓడించగా, వెటరన్ సింగిల్స్ విభాగాల్లో శ్రీకాంత్, పల్లవి చాంపియన్లుగా నిలిచారు.

కనులపండువగా ధన్వంతరి స్వామి కల్యాణ వేడుక



ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): సాయినగర్ సాయినాగేంద్ర ఆలయంలో ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠ రెండో రోజు కనుల పండువగా జరిగింది. స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణ వేడుకకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మెన్ అంబటి సునిల్‌కుమార్‌గుప్తా ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకుడు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి విగ్రహ ప్రతిష్ఠను కృష్ణారావు చేతుల మీదుగా గావించారు. ప్రతిష్ఠ అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్వామి వారి విగ్రహ దాత పి.త్రికోటేశ్వర్‌రావు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్యా, బీఆర్ఎస్ నాయకులు మండడి సుధాకర్‌రెడ్డి, బొట్టు విష్ణు, దేవులపల్లి కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రంగంపేట శ్రీనివాస్‌ముదిరాజ్, బాజాని నాగేందర్, ప్రేమ్‌కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

జనవరి 1 నుంచి నుమాయిష్



సీపీ సీవీ ఆనంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నిరంజన్, ప్రభాశంకర్

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)ను జనవరి 1వ తేదీ నుంచి 45 రోజులపాటు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కోశాధికారి డాక్టర్ బి.ప్రభా శంకర్‌లు పేర్కొన్నారు. నుమాయిష్ నిర్వహణ, ఏర్పాట్లపై తీసుకుంటున్న జాగ్రత్తలను సీపీ సీవీ ఆనంద్‌కు సోమవారం వివరించారు. ఎగ్జిబిషన్‌కు అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి, నిరంజన్ మాట్లాడుతూ.. నుమాయిష్‌లో కొత్త స్టాళ్లకు అనుమతి ఇస్తున్నామని, ఎగ్జిబిషన్ మైదానంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీపీని కలిసిన వారిలో ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధి ధీరజ్‌కుమార్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

గతంలో పార్టీ మారింది మర్చిపోయారా?

- ఎమ్మెల్యేను ప్రశ్నించిన శేరి సతీష్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2014లో మీరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి పేరుతో టీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నారన్నారు.

నేడు జాబ్ మేళా

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ వార్డు కార్యాలయంలో మంగళవారం ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్సు, వీర్ సావర్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో 5వేల ఉద్యోగాల భర్తీకి సుమారు 50కి పైగా కంపెనీలు పాల్గొననున్నట్టు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు అందరూ అర్హులే అన్నారు. వివరాలకు 6300340974, 7989350663లో సంప్రదించవచ్చు.

పుష్పారెడ్డిని పరామర్శించిన రమేష్

బాలానగర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌కు చెందిన మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండకింది పుష్పారెడ్డిని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ మంగళవారం పరామర్శించారు. మోకాలు నొప్పితో బాధపడుతూ సర్జరీ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను పరామర్శించారు.

కార్లో వెంబడించి.. కత్తితో బెదిరించి విద్యార్థిపై దాడి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లిలోని ఇఫ్కాయ్ విద్యార్థిని కార్లు వెంబడించి.. కత్తులతో బెదిరించి దాడికి పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంకర్‌పల్లిలోని ఇఫ్కాయ్ యూనివర్సిటీలో మాదాపూర్‌కు చెందిన ఆదిత్య విద్యార్థి ఇఫ్కాయ్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్స్ చదువుతున్నాడు. ఈనెల 26న కాలేజీ బస్సులో మాదాపూర్‌లో దిగిన అనంతరం అదే కళాశాలకు చెందిన సుమంత్ గ్యాంగ్ తను కార్లో వెంబడించి దాడిచేసి, కత్తులతో బెదిరించారు. ఆ తర్వాత రోజు నుంచి ఫోన్‌లు చేసి బెదిరిస్తూ.. టార్చర్ చేస్తున్నారు. వారి వేధింపులు, బెదిరింపులు భరించలేని ఆదిత్య సోమవారం మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మూడేళ్ల బాలుడి కిడ్నాప్

- పోలీసుల ఉరుకులు పరుగులు
- 8 గంటల్లో ఛేదించిన ముషీరాబాద్ పోలీసులు
- సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాంబాబు

రాంనగర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ పరిధిలో మూడేళ్ల బాలుడు కిడ్నాప్‌నకు గురైయ్యాడు. దీంతో పోలీసులు బృందాలుగా ఏర్పడి ఉరుకులు పరుగులు పెట్టి సీసీ కెమెరాలను జల్లెడపట్టి 8 గంటల్లో బాలుడి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జి.రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్‌లో నివాసం ఉంటున్న అస్మాబేగం, మహమ్మద్ తాజుద్దీన్ తమ 3 సంవత్సరాల కుమారుడు ఎండీ తాకి హమ్మదుతో కలిసి భోలక్‌పూర్ అహ్మద్‌నగర్‌లో తాజుద్దిన్ అన్న లాయక్ అలీ ఉమ్రాకు వెళ్తున్న సందర్భంగా నిర్వహించిన ఫంక్షన్‌కు ఈనెల 26న హాజరయ్యారు. మొదటి మరుసటి రోజు ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో మూడేళ్ల బాలుడు తాకి అమ్మద్ ఆడుకుంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ సమయంలో అశోక్‌నగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న రమాదేవి అనే మహిళ మటన్ (బీఫ్) కోసం ఓలా బైక్ బుక్ చేసుకొని అక్కడికి వచ్చింది షాప్ యజమానికి డబ్బులు ఆన్‌లైన్‌లో చెల్లించి మటన్ తీసుకొని తిరుగు ప్రయాణమయింది. అదే సమయంలో రోడ్డు పక్కన ఏడుస్తూ తాకి హమ్మదు కనిపించాడు. బాలుడి వివరాలు ఆరా తీయగా.. సమాధానం చెప్పలేదు. చుట్టుపక్కల వారిని అడిగితే ఎవరూ స్పందించలేదు. దీంతో ఆమె ఆ బాలుడిని వెంటబెట్టుకొని అశోక్‌నగర్‌లోని ఇంటికి వెళ్లింది. అయితే తమ కుమారుడు కనిపించకపోవడంతో బాలుడి తల్లి ఆదివారం సాయంత్రం 7గంటలకు ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు స్పందించి కేసు నమోదు చేసుకొని బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. బాలుడు తప్పిపోయిన ప్రాంతానికి వెళ్లి సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించారు. బాలుడిని రమాదేవి తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఆ రికార్డుల ఆధారంగా రమాదేవి ఆచూకీ కనుగొనేందుకు పోలీసులు పలు బృందాలుగా విడిపోయి వెతికారు. రమాదేవి వెళ్లిన మటన్ షాపునకు పోలీసులు వెళ్లి ఆమె వచ్చిన బైక్, ఫోన్‌పే నంబర్‌లు తీసుకున్నారు. ఓలా బైక్ వ్యక్తి మాదాపూర్‌లో నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. రాత్రి అశోక్‌నగర్‌కు తీసుకొచ్చి రమాదేవి ఓలా బైకు ఎక్కిన ప్రాం తాన్ని గుర్తించారు. అక్కడ లభించిన సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా రమాదేవి ఇల్లును సోమవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు కనుగొన్నారు. ఇంట్లోకి వెళ్లి చూడగా.. బాలుడు అక్కడే ఉన్నాడు. ఆ బాలుడిని కిడ్నాప్ చేసి ఇంటికి తీసుకొచ్చిన రమాదేవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి 8 గంటలకు బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి ఆచూకీ కనిపెట్టడంలో కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రసాద్ రెడ్డి, సిబ్బంది సీహెచ్ మహేష్, జి.సాయికుమార్, ప్రకాష్, శ్రీకాంత్‌ను ఉన్నతాధికారులు అభినందించారు. రోడ్డు పక్కన దొరికిన బాలుడిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించకుండా ఇంటికి తీసుకెళ్లిన కారణంగా రమాదేవిపై కిడ్నాప్ కేసు నమోదు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఆస్తి కొనుగోలుకు అడ్వాన్స్ ఇచ్చేటప్పుడే ఆలోచించండి!

- డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తాం
- కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి



ఇంటర్వ్యూ

సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమంలో ఆచితూచి అడుగులు వేయకపోతే అసలుకే మోసం వస్తుంది. ఇల్లు లేదా ప్లాట్ ఏదైనా సరే ఆస్తి కొనుగోలు చేసేముందు అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలి. బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు చెప్పే మాటలు ఎలా ఉన్నా సొమ్ము పెట్టి కొనుగోలు చేసే వారు మాత్రం తొందరపడకుండా క్లియర్ డాక్యుమెంట్స్ ఉన్నాయా లేదా అనేది ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాల్సిన బాధ్యత తమదే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి సూచిస్తున్నారు. సోమవారం ఆయన పలు విషయాలను ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి)

అపార్ట్‌మెంట్స్‌లో అనుమతిలేని ఫ్లాట్స్‌కు రిజిస్ట్రేషన్ చేస్తున్నారా?

జీహెచ్ఎంసీ లేదా హెచ్ఎండీఏ ఎంత వరకు అనుమతి ఇస్తుందో అన్ని ఫ్లోర్ల వరకు మేము రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం. ఒక వేళ ఒక అపార్ట్‌మెంట్‌కు మూడు ఫ్లోర్లకు అనుమతి తీసుకొని ఐదు, ఆపైన పెంట్ హౌజ్ వంటివి నిర్మించి అమ్మేస్తుంటారు. వాటికి ప్రస్తుతం మేము రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. బిల్డర్లు, రియల్‌ఎస్టేట్ ఏజెంట్లు మీరు కొనుక్కోండి మేము రిజిస్ట్రేషన్ చేయిస్తామనే మాటలను నమ్మకండి. అనాథరైజ్‌డ్ ఫ్లాట్స్ ఎప్పుడు రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం అనుమతి ఇస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి. తక్కువ ధరకు వస్తుందని తొందరపడితే మేము రిజిస్ట్రేషన్ చేయడం.. దీనివల్ల మీకు బ్యాంకు లోను రాదు.. అక్కడ బిల్డరు మీకు ఆ ఫ్లాట్‌లో నివాసం ఉండేందుకు అనుమతి ఇవ్వరు. దీంతో నష్టపోయేది కొనుగోలుదారులే. జాగ్రత్తగా గమనించాలి.

జీపీఏ, ఏజీపీఏ తప్పనిసరిగా చేయించాలా ?

ఒక వ్యక్తి కొనుగోలు చేసి ఆ వ్యక్తి తరఫున రిజిస్ట్రేషన్ కోసం మరో వ్యక్తిని అనుమతించాలనేదే జీపీఏ. ఇది ఎక్కువగా విదేశాల్లో ఉన్నవారు.. రిజిస్ట్రేషన్ సమయంలో అందుబాటులో లేని వారు ఉపయోగించుకుంటారు. స్థలాలు, ఫ్లాట్లు తక్కువ ధరలకు కొనుగోలు చేసి కాస్త లాభాలకు విక్రయించేవారు ఏజీపీఏ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. వ్యాపారులకు ఇది కాస్త భారమే అయినా.. ఎప్పుడైనా అమ్ముకునేందుకు భరోసా ఉంటుంది. జీపీఏ, ఏజీపీఏ రెండు కూడా ప్రభుత్వ నిబంధనలకు లోబడి చేయటమే కాదు.. వీటివల్ల కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ ఉందన్న భద్రత కూడా ఉంటుంది.

వీలునామా, మ్యారేజ్ సర్టిఫికేట్స్ వల్ల ప్రయోజనాలు ఏంటి?

కుటుంబ పెద్దగా ఆస్తి తగదాలు తదంతనరం ఉండకూడదు అనుకుంటే ముందుగా విల్ డీడ్ (వీలునామా) రిజిస్ట్రేషన్ వల్ల ఎవరికి ఎంతెంత వాటా? అన్నది క్లియర్‌గా ఉంటుంది. కొడుకులు, కూతుళ్లు, మనవళ్లు, మనవరాళ్ల వల్ల మధ్య ఎటువంటి సమస్య లేకుండా ఆస్తుల వాటాలు పంచుకోవచ్చు. దీనివల్ల ఎటువంటి లీగల్ సమస్యలు కూడా ఉండవు. అలాగే మ్యారెజ్ సర్టిఫికెట్ వల్ల భార్యాభర్తలుగా గుర్తించేందుకు ఇదే ఫైనల్ సర్టిఫికెట్. పెళ్లికి ముందు ఉన్న సర్ నేమ్‌ను పెళ్లి అయిన తర్వాత భర్త ఇంటి పేరు పెట్టుకున్నా భవిష్యత్తులో మ్యారేజ్ సర్టిఫికెట్ ఉపయోగపడుతుంది. దీని ఆధారంగానే స్త్రీ ఆర్థిక లావాదేవీల కోసం, భర్త ఆదాయంలో భాగం కావాలన్నా ఇది ఎంతో దోహదపడుతుంది. హిందూ, ఇతర మతస్తులకు కూడా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అనేది పెళ్లి చేసుకున్న ప్రతి జంట బాధ్యత.

సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?

స్థలం, ఇల్లు, అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్, కమర్షియల్ షెల్డర్లు ఏదైనా సరే అవి నిబంధనలకు లోబడి ఉన్నాయా? లేదా అని చెక్ చేసుకోవాలి. ఒరిజినల్ డాక్యుమెంట్లు బ్యాంకులు లేదా ఎన్‌బీఎఫ్‌సీలో తనఖా పెట్టి ఏమైనా లోన్లు తీసుకున్నారా? గత కొన్నేళ్లుగా రిజిస్ట్రేషన్ కాకుండా పెండింగ్‌లో ఉన్నాయా? ఎల్‌ఆర్ఎస్, బీపీఎస్ కట్టారా? ఏమైనా కోర్టు కేసులు ఉన్నాయా? అసలు జీహెచ్ఎంసీ అనుమతి ఉందా? ఇతరులకు ఏమైనా అగ్రిమెంట్ చేశారా? ఇవన్నీ చెక్‌చేసుకున్న తర్వాతనే కొనాలి. అడ్వాన్స్‌లు ఇచ్చి మోసపోయేకంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది. అమ్ముతున్న వ్యక్తికి డబ్బులు అందాయని నిర్ధారించుకున్న తర్వాతనే మేము రిజిస్ట్రేషన్ చేస్తాం. ఏమైనా సందేహాలు ఉంటే ఆ సమయంలో కూడా చెబితే రిజిస్ట్రేషన్ చేయకుండా పెండింగ్‌లో పెడతాం.

రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే వారికి మీరిచ్చే సూచనలు?

రోజూ 50 నుంచి 60 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రోజూ ఉదయం 10.30 గంటల నుంచే సేల్, విల్, గిఫ్ట్, ట్రస్ట్, మార్టిగేజ్, మ్యారేజ్, జీపీఏ, ఏజీపీఏ ఇలా అన్నీ రకాల రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం. మధ్యాహ్నం 3.30 గంటల లోపు డాక్యుమెంట్లతో కార్యాలయంలోకి వస్తే అన్నీ వెరిఫై చేసి అదేరోజు రిజిస్ట్రేషన్ చేస్తాం. హడావిడిగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే బదులు ముందుగానే అన్నీ కేవైసీ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చెక్ చేసుకుంటే గంటల వ్యవధిలోనే మేమే రిజిస్ట్రేషన్ చేస్తాం. కూకట్‌పల్లి ప్రాంతంలోని ప్రజలు రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా అన్నీ పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వచ్చి నన్ను కలిసి నివృత్తి చేసుకోవచ్చు.

యువకుడి దారుణ హత్య

- నిందితుల కోసం పోలీసుల గాలింపు

బాలానగర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి పంచశీలకాలనీ సమీపంలో ఉన్న ప్రాగాటూల్స్ నిర్మాణుష్య ప్రదేశంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. సోమవారం ఉదయం 4గంటలకు డయల్ 100కు ఫోన్ రావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాల కోసం ఆరా తీశారు. వివరాల్లోకి వెళ్తే ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌కుమార్(21) తండ్రి జితేందర్ ప్రసాద్‌తో కలిసి నగరానికి వలస వచ్చాడు. తండ్రితో కలిసి పంచశీల కాలనీలోని ఓ ప్రైవేట్ వర్క్‌షాపు లేత్ మిషన్‌పై పని చేస్తున్నాడు. రాజ్‌కుమార్‌ను పక్కా ప్లాన్‌తో హత్య చేసినట్టు సంఘటనా స్థలంలో దొరికిన ఇనుప రాడ్డును బట్టి పోలీసులు అనుమానిస్తున్నారు. రాజ్‌కుమార్‌ను హత్య చేయడానికి ముందు అతడిని స్నేహితులే నమ్మించి నిర్మాణుష్య ప్రదేశానికి తీసుకెళ్లి కూల్‌డ్రింక్స్, మద్యం తాగించి హత్య చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. హత్య వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, క్లూస్‌టీం, స్నిఫర్ డాగ్స్ సిబ్బంది, చేరుకుని హత్య తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో మేస్త్రీ మృతి

అల్లాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 7:30కు శ్రీవివేకానందనగర్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఓ ఇంటి నిర్మాణ పనులు నడుస్తుండగా అక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటున్న టి.రఘుపతి రావు(34) విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఉదయం 6:30 గంటలకు కూకట్‌పల్లి ఏవీబీ పురంలోని ఇంటి నుంచి బయలుదేరిన రఘుపతి రావు అంతలోనే మృత్యువాత పడడంతో కుటుంబసభ్యుల్లో విషాదం నెలకొంది. మృతుడు రఘుపతిరావు స్వస్థలం ఒడిశాలోని బుస్కిడి గ్రామం, అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్టు సమాచారం. సెంట్రింగ్ పనుల్లో భాగంగా కొలతల తీసుకుంటుండగా పొరపాటున తన టేపు కరెంటు తీగలకు తగలడంతో రఘుపతిరావు మృతి చెందాడు. ఈ విషయమై మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు అల్లాపూర్ పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ఇంటి నిర్మాణ పనులు చేపడుతూ తన భర్త మృతికి కారణమైన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని అరుణ ఫిర్యాదులో పేర్కొంది. ఇదే దుర్ఘటనలో మరో వ్యక్తికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. శ్రీవివేకనందనగర్‌లో మృతి చెందిన కార్మికుడికి మద్దతుగా సెంట్రింగ్ సంఘం సభ్యులు ఆందోళన చేయగా మృతిడి కుటుంబానికి పరిహారంగా రూ.7.5 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిసింది.



● వినతిపత్రం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిని స్థానికులతో కలిసి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, కాంగ్రెస్ నాయకుడు సంజీవ రెడ్డి, వెంకటేష్, రాజాక్ ఉన్నారు.

- దుండిగల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి)



● శుభాకాంక్షలు

నిజాంపేట్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా సాబేర్ అలీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మేయర్ కొలన్ నీలారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు కమిషనర్‌ను ఆమె శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పవన్‌కుమార్, అధికారులు దాసయ్య, సుప్రిత ఉన్నారు.

- నిజాంపేట్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి)



● సమస్యలు పరిష్కరించాలని వినతి

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్‌ను సోమవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద పలు కులసంఘాలు, సంక్షేమ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

- షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)

డీసీ దృష్టికి గాజులరామారం సమస్యలు

గాజులరామారం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్వామి, వెంకట్‌రెడ్డి, చిత్తారమ్మదేవి పాల్గొన్నారు.



డిప్యూటీ కమిషనర్‌కి వినతి పత్రం అందిస్తున్న సొంటిరెడ్డి పున్నారెడ్డి

సర్వరోగ నివారిణి సీతాఫలం

ప్రతి సీజన్‌లో లభించే పండ్లను తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఆయా సీజన్లలో లభించే పండ్లను తింటే ఆరోగ్యంతోపాటు విటమిన్లను సొంతం చేసుకోవచ్చు.



షాపూర్‌నగర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ సీజన్‌లో లభించే మృదు మధుర ఫలం సీతాఫలం. దీనినే కస్టర్డ్ ఆపిల్, చికుఫల్ అని కూడా పిలుస్తారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తినే మధుర ఫలం. ఇది సెప్టెంబరు నుంచి జనవరి వరకు లభిస్తుంది. ఈ పండ్ల ధర కూడా చాలా తక్కువే కావడంతో విక్రయాలు జోరుగా జరుగుతాయి. సీతాఫలం అనేక రోగాలకు ఔషధంలా పనిచేస్తుంది. దీని ఫలమే కాకుండా ఆకులు, విత్తనాలు ఆరోగ్యానికి మేలుచేస్తాయి. సీతాఫలంలో ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గ్రామాల నుంచి అడవుల్లో విరివిగా కాసే ఈ పండ్లను తీసుకువచ్చి షాపూర్‌నగర్, జీడిమెట్ల, దుండిగల్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన, ప్రధాన కూడళ్లు, మార్కెట్లలో సీతాఫలాలను విక్రయిస్తున్నారు.

ఉపయోగాలు

- సీతాఫలంలో విటమిన్- సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉండడం వలన పలు ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.
- రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. విటమిన్-సి ఉండటం వల్ల తెల్ల రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది.
- గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.
- జీర్ణక్రియకు సహాయపడుతుంది. సీతాఫలంలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం, అతిసారం వంటి జీర్ణ సమస్యలు సమసిపోతాయి.
- రక్తపోటు స్థాయిలను నియంత్రిస్తుంది. దీనిలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తనాళాలను విడదీసి, సాధారణంగా పని చేయడానికి సహాయపడుతుంది.
- విటమిన్-ఏ అధికంగా ఉండడంతో కంటి చూపు మెరుగవుతుంది., చర్మం, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.
- చలికాలంలో సీతాఫలం తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అనేక వ్యాధులు నయం చేయడంలో ఈ పండు దోహద పడుతుంది.
- యాంటీ ఆక్సిడెంట్లు ఉండడం వల్ల గుండె జబ్బుల నుంచి రక్షిస్తుంది.

సీతాఫలంలో ఉండే పోషకాలు

క్యాలరీస్	93 శాతం
కొవ్వు పదార్థాలు	0.3 గ్రాములు
కొవ్వు ఆమ్లాలు	0. గ్రాములు
కొలెస్ట్రాల్	0. గాములు
సోడియం	9. మిల్లీ గ్రాములు
పొటాషియం	247 మిల్లీ గ్రాములు
పిండి పదార్థాలు	24. గ్రాములు
పీచు పదార్థాలు	4.4 గ్రాములు
మాంసకృత్తులు	2.1 గ్రాములు
విటమిన్-సి	36.3 గ్రాములు
విటమిన్-బి6	0.2 గ్రాములు
ఐరన్	0.6 మిల్లీ గ్రాములు
కాలియం	24. మిల్లీ గ్రాములు
మెగ్నీషియం	21. మిల్లీ గ్రాములు



షాపూర్‌నగర్‌లో రోడ్డు పక్కన సీతాఫలాలు విక్రయిస్తున్న మహిళ

సీజన్‌లో లభించే పండ్లతోనే జీవనాధారం



ప్రతి సంవత్సరం ఈ సీజన్‌లో వచ్చే సీతాఫలాలను గుట్టలు, అడవుల్లో తెంపుకొచ్చి, పట్టణానికి వచ్చి రోడ్ల పక్కన విక్రయిస్తాం. బుట్ట ఒకటి రూ. 250 నుంచి 300 వరకు విక్రయిస్తున్నాం. రోజంతా అమ్మితే ఖర్చులు పోగా కొంత లాభం ఉంటుంది. కొనుగోలుదారులు కూడా అధికంగా ఉండటంతో పండ్లు బాగా అమ్ముడుపోతున్నాయి. ఈ సీజన్‌లో ఈ పండ్లపైనే జీవనాధారం గడుస్తుంది.

- రుక్మిణి, గాగిల్లాపురం

పిల్లలు పట్టుబడితే తల్లిదండ్రులపైనా చర్యలు

● శ్రీనివాస్, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ



ఇంటర్వ్యూ...

గాజులరామారం, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేస్తున్నామని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలను ఇచ్చి రోడ్డు పైకి పంపవద్దని, అనుకోని సంఘటనలు జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. పిల్లలు వాహనాలు తీసుకొని, రోడ్డుపైకి వచ్చి పట్టుపడితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

- **ట్రాఫిక్ సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నారు?**

కొత్తగా జంక్షన్‌లను వెడల్పు చేసే పనులు జరుగుతున్నాయన్నారు. షాపూర్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై ఉన్న విగ్రహాలను తొలగించామని, రంగాభుజంగా థియేటర్ దగ్గర రోడ్డు వెడల్పు చేస్తున్నామని పేర్కొన్నారు. పైప్‌లైన్ రోడ్డులో ఐలా ఇండస్ట్రీయల్ ఏరియా వారితో కో-ఆర్డినేటర్ చేసుకొని సిగ్నల్స్‌ను ఏర్పాటు కు కృషి చేస్తున్నామన్నారు. జగద్గిరిగుట్ట, గాజులరామారం, మహాదేవపురం చౌరస్తాల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టుగా తెలిపారు.

- **చౌరస్తాల్లో సిగ్నల్స్ ఏర్పాటుకు ఎందుకు జాప్యం జరుగుతోంది?**

గాజులరామారం, మహాదేవపురంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయని, పని పూర్తయితే సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

- **ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు లేవు. ఏర్పాటు చేస్తారా?**

మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఈ విషయమై జీహెచ్‌ఎంసీ అధికారులకు లెటర్ ఫార్వాడ్ చేశామని చెప్పారు.

- **మైనర్లు వాహనాలతో రోడ్డెక్కుతున్నారు. దీనిపై మీ స్పందన?**

మైనర్లు వాహనాలతో రోడ్డుపైకి వచ్చి పోలీసులకు పట్టుపడితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి, రూ. 2 వేల జరిమాన విధిస్తామని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

● బీజేపీ నాయకులు

నిజాంపేట్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు.

నిజాంపేట్ సర్వే నంబరు 89, ప్రశాంతిహిల్స్‌లోని రోడ్డు ఆక్రమించి, అక్రమ అనుమతులు పొంది, చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రగతినగర్ సర్వేనంబరు 178, 179లలో శ్రీకృష్ణ గార్డెన్ వెనుక వైపు రోడ్డును ఆక్రమించుకొని భారీ భవన నిర్మాణం కొనసాగుతున్న విషయాన్ని అదనపు కలెక్టర్‌కు వివరించారు. ప్రగతినగర్ గ్రీన్ బావర్చి వెనుక వైపు సర్వే నంబరు 149ని చూపిస్తూ, అనుమతులు పొంది, నిర్మాణం మాత్రం సర్వే నెంబరు 151లో రోడ్డును ఆక్రమించుకొని దర్జాగా నిర్మాణం చేపడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడి వైఖరిపై గతంలో ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోవడంలేదని, గతంలో ఫిర్యాదు కాపీలను జతచేసి విజయేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

దుండిగల్ మున్సిపాలిటీలో

దుండిగల్ మున్సిపల్ పరిధి, బౌరంపేట లహరీ గ్రీన్‌పార్కు కమ్యూనిటీ హాల్ నందు నాలుగు పార్కుల్లో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కూడా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అమలేశ్వరి, అరుణ్‌రావు, ఈశ్వర్ రెడ్డి, కుమార్‌గౌడ్, శ్యామ్‌కుమార్ రెడ్డి, మేకల బాలకృష్ణ, నవీన్, మల్లంపేట ఆంజనేయులు ఉన్నారు.

రూ.96 ఇంటి పన్నును రూ.61 వేలకు పెంచారు

● ప్రజావాణిలో వృద్ధురాలి ఆవేదన

కుత్బుల్లాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ సర్వే నంబర్ 348/1లో ఖాళీగా ఉన్న స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేయాలని సీపీఐ నాయకులు ఉప కమిషనర్ మల్లారెడ్డిని సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో విన్నవించారు. డివిజన్‌లో ఒక్క పార్కు కూడా లేదని, అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిలో పార్కు చేయాలన్నారు. అదేవిధంగా పైప్‌లైన్ రోడ్డులో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. 96 రూపాయాలు వచ్చిన ట్యాక్స్‌ను నేడు 61వేల రూపాయాలు కట్టమని అధికారులు నోటీసులు జారీ చేశారని సీతమ్మ అనే వృద్ధురాలు మున్సిపల్ కమిషనర్ నర్సింహ్మాకు తన గోడు వెళ్లబోసుకున్నారు. తప్పకుండా పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉమామహేష్, స్వామి, హరినాథ్‌రావు, ప్రవీణ్, శేఖర్, ప్రసాద్, ఎస్‌ఆర్‌నాయక్ నగర్ వాసులు ఆలూరు వెంకటశేషయ్యచారి, జగతయ్యనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఇంటి పన్ను తగ్గించాలని వృద్ధురాలు వినతి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సబ్‌స్టేషన్ ఏఈ ఇఎస్‌ఆర్ కృష్ణ తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

డబ్బాలను తొలగించాలి



రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వెలసిన డబ్బాలు

జీడిమెట్ల, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో సర్వే నంబర్ 348/1లోని ప్రభుత్వ స్థలాన్ని గత కొంతకాలంగా కొందరు డబ్బాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు సాగిస్తూ, శాశ్వతంగా నిర్మాణాలు సాగించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇతర సౌకర్యాల కోసం వదలిపెట్టిన స్థలాన్ని కొందరు నాయకులు కబ్జాచేసి అమ్ముకుంటున్నారు. అలాగే వార్డు కార్యాలయం సమీపంలో కూడా డబ్బాలు ఏర్పాటుచేశారు. నేడు జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడానికి యత్నిస్తుండగా అడ్డుకోవాలని చూడటం విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. తక్షణమే అధికారులు అక్రమంగా ఏర్పాటుచేసిన డబ్బాలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

సూరారంకాలనీ రాజీవ్‌గృహకల్ప వాసులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మాజీకార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గృహకల్ప నుంచిబాలానగర్ రూట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని అధికారులు ఈబస్సు సౌకర్యం కల్పించారని అన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘంనాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

● సీఐటీయూ నాయకులు

దుండిగల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకోవాలని ప్రజల తరఫున సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దుండిగల్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ ప్రజలు మంచినీటిని డబ్బులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో తాగునీటి సమస్య వారికి తోడైందన్నారు. అదేవిధంగా మెయిన్ రోడ్డు నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు వీధిలైట్లు లేక మహిళలు చీకటిలో రావాలంటే భయపడుతున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. నివాసాలు ఉంటున్న ప్రాంతంలో పారిశుధ్య పనులు కొనసాగించాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపులను, అంగన్‌వాడీ కేంద్రాన్ని, బస్తీదవాఖానాలను నెలకొల్పాలన్నారు. ఈ సమస్యలన్నీ సానుకూలంగా విన్న సత్యనారాయణ సాధ్యమైనంత త్వరలోనే సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని, ముందుగా వీధి లైట్లు సమస్య పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. మిగతా సమస్యలను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు.ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో డబుల్ బెడ్‌రూమ్ నివాసితులు భాస్కర్, రాజు, చాంద్, నాగమణి, వెంకట్, శ్వేత, పుష్ప, భారతి ఉన్నారు.



కమిషనర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మూసీ సుందరీకరణకు జేఏసీ ఏర్పాటు చేయండి

● పునరావాసం కల్పించిన తర్వాతే బాధితులను తరలించాలి : ఆప్

పంజాగుట్ట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మూసీ బాధితులకు శాశ్వత పునరావాసం కల్పించిన తర్వాతే వారిని వేరే ప్రాంతాలకు తరలించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు.

మూసీ సుందరీకరణకు అన్ని పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేయాలని, డీపీఆర్ ప్రాజెక్ట్ రిపోర్టును విడుదల చేయాలన్నారు. ఆప్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మూసీ బాధితుల సమావేశం సోమవారం జరిగింది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదనీ, ఇళ్లను అన్యాయంగా కూలిస్తే ఊరుకోబోమన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు పునరావాసం కల్పించకుండా వారిని రోడ్డున పడేయడం దారుణమన్నారు. సమావేశంలో మూసి బాధితుల హక్కుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ అఫ్సా సలాం, వైస్ ఛైర్మన్ సుధారాణి, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాములు గౌడ్, మహిళా వింగ్ అధ్యక్షురాలు హేమ జిల్లోజు, డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు లక్ష్య నాయుడు, దివ్యంగా కమిటీ అధ్యక్షుడు రమేష్ దర్శనం, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖాలీం బాబా, నేతలు ఠాకూర్ రాకేష్ సింగ్, ఎండీ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాధితులు, ఆప్ నాయకులు

ఇళ్ల జోలికి వస్తే సహించేది లేదు : తాండావాసుల హెచ్చరిక

దుండిగల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ తాండా-2లో ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, టౌన్ ప్లాన్ సిబ్బంది ఒక ఎక్సలేటర్‌తో నిర్మాణాలను కూల్చడానికి సోమవారం వెళ్లారు. ఈ విషయాన్ని పసికట్టిన స్థానిక తాండావాసులు, తాండా పుట్టినప్పటి నుంచి తాము ఇక్కడే ఇళ్లు కట్టుకొని ఉంటున్నామని, ఓ మహిళ ఫిర్యాదు చేస్తే ఎలా కూల్చడానికి వస్తారని అధికారులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఇళ్ల సమస్య గత సంవత్సరం కాలంగా కొనసాగుతూనే ఉంది. గత 50 సంవత్సరాలకు పైగా ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నాం. మా ఇళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని అధికారులకు అడ్డుపడ్డారు. దీంతో విధి లేని పరిస్థితుల్లో కమిషనర్ సిబ్బందితో వెనుతిరిగారు.



కూల్చి వేతలకు వెళ్లిన కమిషనర్‌ను చుట్టుముట్టిన తాండా వాసులు

టపాసుల ట్రేడ్ లైసెన్స్‌ల జారీలో అవకతవకలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జంటసర్కిళ్ల పరిధిలో టపాసుల ట్రేడ్ లైసెన్స్‌ల జారీలో పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రేడ్ లైసెన్స్‌లు ఒక ఉన్నతాధికారి పర్యవేక్షణలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే క్రాకర్స్ అమ్మకానికి అనుమతులు జారీ చేస్తారు. దీనికి భిన్నంగా శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టైపిస్టులకు ఈ అధికారాలు ఏవిధంగా ఇస్తారని కార్యాలయంలోని సిబ్బందే గుసగుసలాడుతున్నారు. అదేవిధంగా జీడిమెట్ల, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటి వరకు కూడా లైసెన్స్‌లు జారీ చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం విమానపురి కాలనీలో పెద్దఎత్తున నిల్వచేసిన టపాసులను బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇప్పటికే నగరంలో ఓ టపాసుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో స్థానికులు వణికిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు లైసెన్స్‌ల జారీలో పక్కాగా వ్యవహరించి, ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పట్టాలు పొందిన వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

దుండిగల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ దుండిగల్ మండల పరిధిలోని బొమ్మర పోచమ్మపల్లి గ్రామ పరిధిలో గల సాయి పూజా కాలనీ, 120 బస్తీ, డాక్టర్ బస్తీ, తదితర కాలనీల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 58, 59 జీవోల కింద పట్టాలు పొంది నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ సమస్యకు జిల్లా అధికారులే పరిష్కారం చూపాలని 120 బస్తీ నివాసి ఎండీ హాజీ సోమవారం మేడ్చల్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా హాజీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలుగా ప్రవేశపెట్టిన 58, 59 జీవోల ద్వారా ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు లబ్ధి పొందారని, ప్రస్తుతం ఉంటున్న ఇళ్లను తొలగించి, ఆ జీవోల ద్వారా అర్హులైన వారు నూతనంగా ఇళ్లు నిర్మించుకోవాలంటే మండల రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది అడ్డుకుంటూ, బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్ ద్వారా తమకు ఇచ్చిన పట్టాల విషయంలో పరిశీలించుకోవడానికి వెళితే వెబ్‌సైట్ పని చేయడం లేదని, దీంతో తమకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కాబట్టి 120 కాలనీ ప్రజల సమస్యకు పరిష్కారం చూపాలని హాజీ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

వీడియోను లైక్ చేస్తే డబ్బులంటూ..

● రూ.2.20 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వీడియోలు చూసి లైక్ చేస్తే డబ్బులు ఇస్తామని నిరుద్యోగిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ.2.20 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన నిరుద్యోగ యువకుడు (31) ఉద్యోగాన్వేషణలో ఉండగా ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్‌టైం/ఫుల్‌టైం జాబ్ ఆఫర్ చూసి, అందులోని నంబర్‌కు కాల్ చేయగా జాబ్ కన్సల్టెంట్ నని పరిచయం చేసుకున్న సైబర్ నేరగాడు.. ఇంట్లో కూర్చొని వీడియోలు చేసి డబ్బు సంపాదించవచ్చని చెప్పాడు. అందుకోసంఅతడిని ఓ టెలిగ్రాం గ్రూపులో చేర్చాడు. నేరగాళ్లు పంపిన 3 వీడియోలను లైక్ చేసి దానికి సంబంధించిన స్ర్కీన్‌షాట్‌లను వారికి పంపించాడు. దీంతో బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ఒక్కో వీడియోకు రూ.50 చొప్పున రూ.150 జమచేశారు. వీఐపీ గ్రూపులో చేరితే 30 శాతం ఎక్కువ సంపాదించవచ్చని చెప్పడంతో ఫోన్‌కు పంపిన లింక్ ద్వారా ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని స్టాక్‌లు కొనుగోళ్లు, విక్రయాలు చేశాడు. పలుదఫాలుగా రూ.2.20లక్షలు వసూలు చేశారు. యాప్ వాలెట్‌లోని డబ్బులు విత్‌డ్రా కాకపోవడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జేఎన్‌టీయూ కాలేజీల్లో బీఫార్మసీ సీట్లు ఫుల్

● బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుకూ డిమాండ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఎంపీసీ అభ్యర్థులనే కాదు.. బైపీసీ అభ్యర్థులను కూడా జేఎన్‌టీయూ ఇట్టే ఆకర్షిస్తోంది. తాజాగా సాంకేతిక విద్యాశాఖ విడుదల చేసిన బైపీసీ స్ట్రీమ్ సీట్ల కేటాయింపులో జేఎన్‌టీయూ హైదరాబాద్, సుల్తాన్‌పూర్ బీఫార్మసీ కళాశాలల్లో సీట్లన్నీ భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఫార్మసీ కాలేజీలో మొత్తం 65 బీఫార్మసీ సీట్లుండగా, 43 రెగ్యులర్, 22 సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరీ సీట్లు భర్తీ అయ్యాయి.

అలాగే, జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో మొత్తం 66 బీఫార్మసీ సీట్లుండగా, 33సీట్లు రెగ్యులర్, మరో 33 సీట్లు సెల్ఫ్‌ఫైనాన్స్ కేటగిరీల కింద భర్తీ అయ్యాయి. కాగా, హైదరాబాద్ జేఎన్‌టీయూ కాలేజీలో గతేడాది ప్రారంభించిన బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులోనిమొత్తం 64సీట్లలో ఎంపీసీ అభ్యర్థులు 26మంది చేరగా, బైపీసీ అభ్యర్థులు 38మంది చేరడం విశేషం.